# పనికిరాని గతం



అనూరాధా కృష్ణ బెల్లంకొండ

చలంగారి తర్వాత ఎవడ్నీ.... ఈ ఆడాళ్లు గౌరవించట్లేదు... ఏమయినా సరే.... ఫరెవర్ ఫస్టుదయిన ఆ పోస్టుని కొట్టేయాల్సిందే అన్న యాంబిషన్‌లో ఉన్న నాకు, విశ్వాసం ఉరఫ్ పడని వాళ్లనే పొగరు పొంగింది.

'టీ' పొంగడంతో.... ఒక్కసారన్నా స్టౌలో పడకుండా టీ చేయడం ఎలాగా అని పెద్ద బెంగ.... ఆడ దిక్కు లేని కొంప.... నేనే కడిగి చావాలి.... పదిసార్లు ఎంగిలి కప్పుతో తాగుతాం....

అడిగే వాడెవడు..... అడిగే వాడు లేకపోతే అపర అనసూయ కూడా 'దుకాణం' పెట్టదూ..... మనమెంత....

నా కథల్బదివి.... అందులోని నా నిజాయితీకి పడిపోయిందంట... వనజ.... కంప్యూటర్ మాయాజాలంతో నెలకి పాతిక వేలు సంపాదిస్తూ "పెద్దగా సంపాదన లేకపోయినా సరే... మీ అన్నని నాకు ముడేయించవే.... మూల కూర్చోబెట్టి దేవుళ్లా చూసుకుంటాను" అని మా చెల్లెల్తో తెగపోరుతోందిట.

ఉద్యోగస్తురాల్తో కాపురం అంటే బట్టలుతికిస్తుందేమో సొసైటీని ఉతకడానికి పనికొస్తుందిలే... ఆలో చిద్దాం.....

సిగరెట్ల కోసం బయటికొచ్చా.... నా 'టీ' దాత మొగుడెదురయ్యాడు.

"ఇంటికొచ్చినప్పుడల్లా దానికేం నేర్పుతావో గానీ... ఖర్చు పెట్టేంత తీరిక లేని సంపాదనా పరుడ్ని.... నన్ను లెక్క చెయ్యక... మగాడంటే నీలా ఉండాలంటుందేంట్రా నా భార్య" ప్రేమగా చొక్కా కాలర్ పట్టుకుంటూ అడిగాడు.

"ఒకస్థాయి వరకూ ఆడాళ్ళు డబ్బుకు విలువిస్తారు. ఆ తర్వాత... విలువలు వేరే... కార్ డ్రైవర్‌తో లేచిపోయిన కోటీశ్వరుల భార్యలంటే అదేమరి."

"బయపెట్టకురా... నేనంటే.... నా పెళ్ళాం పడి చావాలి - మార్గం చెప్పు."

"నువ్వు పడిచావడమే."

"నిజంగా పడి ఛస్తుందా."

"పనికి మాల్నోడు పడిఛస్తేనే.... ప్రాణాలిస్తారు... మొగుడంటే.... ఇంకా వుంది.... సావి త్రైపోద్ది."


"ఐలవ్ మై పెళ్ళాంరా." కొండంత భారం దిగినట్లుగా వెళ్లిపోయాడు.

కొత్త బిచ్చ పెదవలు - పెళ్లయిన కొత్తలో - పదిసార్లు పడగ్గదిలోకి ఈడ్చుకెళ్ళి నొప్పులు జ్వరాలు తెప్పించి.... జాణతనం నేర్పే మొగుడు.... జ్వరాలొచ్చి మంచాన పడ్డా.... విరహ జ్వరంతో ఒంటి మీద పడ్డా..... పండగ పూట పాత పెళ్ళాం మొహంతో తప్పించుకుంటుంటే.... పెళ్ళాలు ఇంకెందుకు లెక్క చేస్తారు.

"ఏం రైటర్ గారూ... ఈసారేం రాస్తున్నారు... పంపకముందే.... ఓ జెరాక్స్ కాపీ ఇవ్వచ్చుగా...."

షాప్‌లో అడుగు పెడుతుండగానే అడిగింది కిరాణా వైఫ్....

"ఎందుకూ కొత్త తిట్లు నేర్చుకోడానికా.... మగాళ్ళె ఉండి మన జాతి పరువు తీస్తారేంట్రార్."



## రేటు పెంచింది!

'జయం' చిత్రంతో మన తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సదా ఆ చిత్రం హిట్ అవటంతో రేటుపెంచేసింది. 'సంతోషం' ఫేమ్ శ్రియా ఎంత డిమాండ్ చేస్తోందో అంత రేటు తనూ డిమాండ్ చేస్తోందట. 'జూన్-జూలై' సదా నటించిన తొలి చిత్రం అయినప్పటికీ ఆ చిత్రం షూటింగ్ ఇప్పటివరకూ జరుగుతూనే ఉంది. నిర్మాత ఆ చిత్రంలో మరికొన్ని సీన్స్ తియ్యడానికి సదా డేట్స్ అడిగితే ఎక్స్‌ట్రా డబ్బు ఇస్తేగానీ చెయ్యనని మొండికేసిందట. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న నిజం సదాకు బాగా తెలుసు.

నొచ్చుకుంటూ అడిగాడజ్బెండ్.

"జనరల్‌గా మనం ఎదవలమే."

"మగాళ్ళలో మంచోళ్ళే ఉండరా.... ఇప్పుడు మీరు చూడండి... ఊళ్ళో ఏ ఆడదాన్నడిగినా... ఎంత మెచ్చుకుంటారు మిమ్మల్ని" నా తరపున నన్నే తిడుతూ బెంగ పడ్డాడు.

"బయటి కొస్తే తప్ప... మన ఎదవతనం మనకు తెలీదు... మనం ఎప్పటికీ ఆడాళ్ళంత ఉదాత్తంగా ఉండలేం."

"కోటికొక్కరు.... మీ లాంటి వాళ్ళుంటారండి."

ఇచ్చిన ఒక పాకెట్ డబ్బుకి రెండు పాకెట్లిస్తూ అంది వైఫ్. అర్థమైన హజ్బెండ్ ఏదో అనబోయేసరికి ఉరిమి చూసింది.... తనిచ్చిన కట్నంతో షాప్ పెట్టుకున్న అర్భకుడు.... ఏమీ అనలేక వెర్రినవ్వొకటి నవ్వాడు.

బయటికొచ్చాను. ఇంటివేపొస్తు బలంగా పీల్చడంలో టేస్ట్ అనుభవిస్తున్నా.... ఒక సిగరెట్‌కి పదకొండు నిమిషాల ఆయుఃశ్శు ఖర్చవుతుందని రీసెంట్ రిపోర్ట్స్.... ఎయిడ్స్ కెందుకు భయపడి ఛస్తారో తెలిసి చావదు.

"కత్తిలాంటి మగతనం.... మొండి బారి పోద్ది.. ఏందా తాగుడు."

బుల్లెట్‌లా వచ్చింది ఆడగొంతు.

ఎవర్తది.... చుట్టూ చూసాను.

"పెళ్ళి కాకముందే పొగచూరిపోతే.... పెళ్ళానికేం పనికొస్తావ్.... మోజుపడ్డోళ్లని ఏ ఏట్లో దూకమంటావ్"

గొంతులోనే పొంగుతున్న ఆడతనం... స్పష్టంగా వినిపించింది.

నిలబడ్డ చోటే ఉంది గాలికొదిలేసిన బంగ్లా ఒకటి - అందులో మనుషులు కూడా దాదాపు అలాంటి వాళ్లే.... ఓ యాభై మంది దాకా ఉంటారందులో, తలోపని చేసుకుంటూ సాయంత్రమయ్యేసరికి, బూతుల కాక 'లిపి'ని, తన్నులాటకాక కొత్తపేరునీ కనిపెట్టడానికి గెలీలియో ప్రయత్నాలు చేస్తుంటారు. బాత్ రూం లాంటి తడికి చాటున కదలిక - గట్టిగా పీలుస్తూ అటెల్లా...

"అబ్బ - ఆ చప్పుల్లేవో ఆడాళ్ళ మూతుల మీద చెయ్యచ్చుగా"

మొహమాటం లేకుండా వినిపించింది కొత్త గొంతు.

ఇహ లాభం లేదని దగ్గరకెళ్ళా, అవతలికి చూడబోతుండగా పరుగెత్తుతున్న చప్పుడు, తలుపుల్లేని బంగ్లా తలుపు దగ్గర తలవరకూ మెరిసింది.... చిక్కటి నల్ల మెరుపు.... కిసుక్కుమంటూ నవ్వింది... మల్లెపూల తెలుపంతా నల్లటి ఆడపిల్లల పళ్ళకెందుకిస్తాడో దేవుడు. ఎంతయినా రసికుడు గదా.....

"అంత దమ్ముందా" అక్కడ్నుంచే అంది.

ఓసి నీదుంపా తెగ.... ఎవరీ అజ్‌నబీ....

వదిన కావాల్లో అని మొత్తుకుంటున్న మా రాక్షసికి దీన్నంటగడితే ఎలా ఉంటుందీ.... నాటు దాన్ని అరపెళ్ళాన్ని చేసావేంట్రా అని.... పండక్కొచ్చినప్పుడల్లా పచ్చడికింది కొడుతుందా జీవితాంతం.... అయినా సరే....

పిచ్చిమోజెట్ ఫస్ట్ సైట్.... పెళ్ళయిందా... పెటాకుల్జెయ్యడం ఎంతసేపులే.... నిజంగా అంత టెంప్టింగ్ లేడీ......

"ఏంటా ఎర్రి చూపులు... ఆడదాన్ని అక్కడా చూసేది" ముద్దు మొహం వేపే చూస్తున్న నన్ను గద్దించింది.... వామ్మో.... చూపు దింపాను.


ఫెళ్లున నవ్వింది.... వెన్నెల కుప్పని ఊడ్చి మొహాన కొట్టినట్లైంది. ఏం నవ్వు దీన్నొదిలే ప్రసక్తే లేదు.... ఆ నవ్వుల్లో నగ్న స్నానాలు చెయ్యాల్సిందే.... జీవితాంతం.....

"ఏంటి రైటర్ గారూ.... భూత్ బంగ్లా మీద రాద్దామనా..... వాళ్ళ బూతుల మీద రాద్దామనా" వెళ్తూ ఆగి జోకులాంటి దేడిసాడు డీసెంట్ మాటల్తో భార్యని హింస పెట్టే అనుమానపు జంటిల్మన్.

"పెరిగిన వాతావరణం వల్ల బూతులొస్తే ఫరవాలేదు... పెళుసు మనస్థత్వం వల్ల పెళ్ళాల్ని హింస పెట్టే నా కొడుకుల్నే.... పాత చెప్పుల్తో

## భయం

కరీనా కపూర్ విపరీతంగా రేట్లు పెంచెయ్య డంతో ఆమె అంటే నిర్మాతలకు భయం పట్టుకుంది. కరీనా తల్లి బబిత మాత్రం నిర్మాతల నుంచి భారీ మొత్తంలో రెమ్యూనరేషన్ డిమాండ్ చేస్తోంది. కరీనా కపూర్ నటించిన 'జీనా సిర్ఫ్ మేరే లియే', 'తలాష్', 'ఖుషీ' చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉంటే, ప్రస్తుతం ఒకే ఒక్క సినిమా మాత్రం షూటింగ్‌లో ఉంది. అంటే కరీనాకు ఆ తరువాత నటించడానికి చిత్రాలే లేవన్నమాట. బబిత ఇలాగే హై రెమ్యూనరేషన్ డిమాండ్ చేస్తే కరీనా ఖాళీగా ఇంట్లోనే కూర్చోవలసివస్తుంది అంటున్నారు బాలీవుడ్ నిర్మాతలు.





పబ్లిగ్గా కొట్టాలి."

కదుల్తూ అన్నా.... కార్గిల్ బుల్లెటంటే కరెక్టుగా తగిలినట్టుంది.

"అవునవును" నవ్వును అప్పు తెచ్చుకోవడానికి వెర్రి ప్రయత్నమొకటి చేస్తూ వెళ్ళాడు.

ఇంట్లోకి వెళ్ళా..... మరోసారి టీ తాగి రిలాక్స్‌గా కూర్చున్నా 'ఎఫ్' ఛానల్లో ఆడతనపు అద్భుతమైన గ్రేస్‌ని ఆర్టిఫిషియల్‌గా చూపిస్తున్న వైనాన్ని అలా చూస్తుండి పోయా....

"ఉన్నావా"

పరిచితమైన లేతగొంతు..... ఆ బంగ్లాలో ఏక్టివ్‌గా తిరిగే పన్నెండేళ్ళ ఆరింద జ్యోతి.

"వస్తదంట"

"ఎవరు"

"సుజాత".... అదే నువ్వెందాక వస్తుంటే మాటలనింది చూడు.... అది."

అదృష్టం దరిద్రం పట్టినట్టు పట్టినట్టుంది.

"నేనెలా తెలుసు."

"నేను చెప్పిన.... పొద్దున చూసిందట.... ఒకటే అడుగుతుంది.... కొత్తగొచ్చింది.....మా బంధువే.... నువ్వంటె పడి ఛస్తుంది."

ఇంతలోనా.... చిన్నపిల్ల దీన్నెలా అడగాలి.

"సెకండ్ షో వదిలింతర్వాత వస్తదంట... నిద్రపోకు..... నన్ను తిట్టుద్ది."

బాదం పప్పు తీసుకుని ఒళ్లో మూటగట్టుకుని వెళ్ళిపోయింది. తథాస్తు దేవతలుంటారని ఎవడైనా అంటే తన్నాలనిపించేది - తప్పు నాదే అంత సూపర్ బ్లాక్ బ్యూటీ..... ఇంత ఈజీగా కౌగిళ్లోకి వస్తుందా...

ఇలాంటివి అప్పుడప్పుడు అనుభవమే... ఆ టైమ్ వరకూ నా పని చేసుకుంటూ ఉండడమే... ఎన్నడూ వెయిట్ చెయ్యలేదు....

ఈ రోజు..... నిమిషాలు గంటలయ్యాయ్.... రాత్రి పదకొండు గంటలకు తలస్నానం చేసా.... సిగరెట్ సుగంధం ఇబ్బంది పెడుతుందేమోనని మూడు సార్లు బ్రష్ చేసా.... యాలకుల డబ్బా ఖాళీ చేసా.... ఇలాంటి సందర్భాల కోసం.... నేను కనిపెట్టిన నేచురో పతి.... నిమ్మరసం.... చక్కెర.... నాలుగయిదు సార్లు తాగా... శక్తి ఎగిసి పడుతోంది.

"ఆడది తయారైనట్టు తయారైనవే.... నా కోసవే"

సుజాత.... పెళ్ళున నవ్వింది. అటు చూసాను. "పెట్టే వచ్చాన్లే.... ఎందుకంత భయం" తలుపు వేసే వచ్చిందన్న మాట....

సొంతింట్లోలా లోపలికి దారి తీసింది..... నేను వెళ్ళగానే రూమ్ తలుపేసింది... ఓసినీ దుంపాతెగ" అనుకోవడం పూర్తి కాలేదు.

జింక పిల్ల మీద పడ్డ సివంగి అయింది.

నాటుసారా తాగినట్టుగా కళ్ళు గిర్రున తిరిగాయ్. సర్రుమంటూ చిరిగిపోయింది నా షర్ట్. చరిత్రాత్మక రేప్ మొదలయిన ఫీలింగ్....

పీలికలు అవతల పడేసింది.... 'కొనిస్తాలే' పీలికలవేపు పిచ్చి చూపులు చూస్తున్న నా మొహాన్ని లాగేసుకుంది.

దాడి నెంబర్ టూ మొదలెట్టింది.

బుగ్గ ఊడినట్టనిపించింది.... ఎందుకైనా మంచిదని తడిమా "ఉందిలే"

హఠాత్తుగా చెవందుకుంది. చిన్నపిల్లలా చప్పరించడం మొదలెట్టింది. ఊ....ఊ.... అని గారాలు పోతూ గోవిందా.... వాత్సాయనుడు ఉరేసుకోవాల్సిందే....

వదిలేసి అలా కళ్ళు మూసుకుంది. బతికాను. ఊపిరి తీసుకునే గోల్డెన్ ఛాన్సొచ్చింది. ఓసి దీని దుంపాతెగ.... అలా ఉండిపోయి ఆ అనుభూతిని ఎంతగా అనుభవిస్తోంది మహర్షిలా....

షావోలిన్ సన్యాసిలా ఎగిరి బెడ్ మీద పడిపోయింది. పడితే పడింది. తాగి పడేసుకుంది నన్ను మత్యు యంత్రాన్ని ఛేదించినంత గురితో..... సరిగ్గా తన బుగ్గ మీద నా పళ్ళు వత్తిగిల్లాయ్ - పళ్ళు విరుగుతాయేమో అన్పించింది.

నిశ్శబ్దంగా మొహంలో మొహం పెట్టింది. నొప్పికి చచ్చుంటుంది. గర్వంతో చూసాను.

"ఏం మొగోనివి.... ఆడదాని బుగ్గ కొరకడం చేత కాదు."

గుత్తుకు తీసుకున్నా - మంట గలిసిన మగజాతి పరువుని.

## కొత్త జూహీ

బాలీవుడ్‌లో షారూఖ్‌ఖాన్ కొత్త జూహీ చావ్లాగా ప్రీతీజింతాను అభివర్ణిస్తున్నారు. షారూఖ్‌ఖాన్ కరణ్‌జోహార్ సినిమాకు ప్రీతీజింతా పేరును సజెస్ట్ చెయ్యడమేకాకుండా, హోమ్ ప్రొడక్షన్ సినిమాల్లో కూడా ప్రీతీజింతాను బుక్ చేసుకున్నాడట. ఆఖరికి హుండాయ్ కార్ యాడ్‌లో సైతం షారూఖ్, ప్రీతీలు కలిసి నటించారు. ఇక ప్రీతిపంట పండినట్లే!

## అడ్జెస్ట్

మిస్ యునివర్స్ సెలీనా జైట్లీ నాకు చాలా కోపం ఎక్కువ. నా ఈ స్వభావం కారణంగా మగాళ్ళు నా దగ్గరకు రావడానికే భయపడతారు అంటోంది. నా కంపెనీ భరించాలంటే వారికి చాలా ఓర్పు, సహనం అవసరం అని చెబుతోందీ ముద్దుగుమ్మ. అంటే సెలీనా జైట్లీ పరోక్షంగా బాలీవుడ్ హీరోలను హెచ్చరిస్తోందా! సల్మాన్, సంజయ్‌దత్‌ల వంటి వారి గురించే ఈ కామెంట్ అయి ఉంటుందా?



రక్తం వరదలైనా సరే అనుకుంటూ.... పట్టి పీకా అనకొండలా....

"అబ్బ.... మోజు పడ్డ మొగోడంటె ఇట్టుండాలె..."

చచ్చేంత ఇష్టంతో ముద్దు పెట్టి అంది.... పిశాచి..... ఈ రాక్షస సరసం సమ్మోహనంగుందటే....

"నా బంగారం" -

కళ్ళలో కనుపాపలు పెట్టి, చేతులతో మెటికలు విరిచింది. మైనస్ జీరో ప్లెజెంట్‌నెస్. వెయ్యి మంది అమ్మల గొంతులోని బిడ్డల పట్ల మార్దవం....

చిచ్చు బుడ్డిలా పొంగిన ఆవేశం. అంతే వేగంగా కిందికి దిగింది.

ఐ తాట్ ఎమోషన్.... పెదాల మీద పెదాలు అద్దింది.

ఏ అనుభూతి లేని శూన్యత.... అద్భుతంగా ఉంది.

పౌరుషం చిచ్చు బుడ్డయింది.... వెన్నెల్లా నవ్వింది.

నువ్వు నాకర్థం కావే రాక్షసి.

మానవ పరిణామ క్రమంలో అదే శ్రద్ధతో.... అంతే మమకారంతో అద్దాల బిడ్డకి, గడ్డాల వాడికీ ఎప్పటికీ తేడా ఉండదనా.... ఎంత తేలిక మగాళ్ళంటే....

ఎందుకో...

కళ్ళు మూసుకున్నాను..... ఎంత నిశ్చింత....

అమ్మ ఒళ్ళో ఉన్నప్పటి నిశ్చింత.... వెయ్యి జన్మలిలాగే ఉంటే బాగుండుననిపించింది.

"కళ్ళెందుకు మూసుకున్నావ్.... నల్లగా ఉన్నాననా... ఏం చెయ్యను..... దేవుడిచ్చిండు."

తన భాష గమ్మత్తుగా ఉంటుంది. నాటు తనాన్ని, నాజూకు తనాన్ని కలిపి.

"నీ అందమంతా నీ ఒంటి రంగులోనే ఉంది. కసెక్కించే కారు నలుపు."

ఫెళ్ళున వెలిగింది మొహం

"నిజంగానా..."

తాచులా లేస్తూ అడిగింది...

అనుభవం తనది... అనుభూతి నాదీ అయింది....

తుఫాను బీభత్సం ఆగింది..... ప్రశాంతత సముద్రమయింది... జీవితకాలపు అలసటతో... పసిబిడ్డలా నా గుండె మీద నిద్రపోతోంది. డిస్టర్బ్ చేయకుండా.... అలా చూస్తుండి పోయాను.

చాలా సేపటికి.... కళ్ళు తెరిచింది.

నవ్వాను....

అప్పుడు పడింది సిగ్గు... మొట్టమొదటిసారి.....

"ఊ" గుండెల మీద తల దాచేసుకుంది.

ఎక్స్ట్రార్డినరీ.....

ఆడపిల్ల సిగ్గు పడడంలో ఉండే.... అత్యద్భుత అందం విశ్వరూపమయింది. అలా జారిపోయి చేతుల్లో మొహాన్ని దాచుకుంది. సిగ్గంటే... మొహంలోని భావానికి సంబంధించిన సిన్సియర్ స్పృహతోనో....

లేచి కూర్చున్నాను. "చల్లటి రక్తం"తో ఒళ్ళోకి తీసుకున్నాను.

"చెప్పు నీ గురించి" మొహాన్ని అందంగా కప్పుతున్న వెంట్రుకల్ని జరుపుతూ అన్నాను.

"మొగుడొదిలేసాడు." ఫెళ్ళున మళ్ళీ నవ్వడం మొదలెట్టింది, పాత సుజాతలా....

"ఇలాంటివి చేస్తున్నావనా..."

"నాకేం ఖర్మ.... ఆడితో ఉన్నప్పుడు.... మంచోడు..... దొరసానితో లేచిపోయిండు. కొంచెం డబ్బాశలే.... నా దగ్గర డబ్బుల్లేవుగా" కిసుక్కున నవ్వింది..... జీవిత విషాదాన్ని ఒక్క నవ్వుతో కొట్టేసింది.

"ఎవడ్నో ఒకడ్ని పెళ్ళి చేసుకుని.... కానీ... లాభం లేదు.... నాకెవడూ మొగోడు లాగా అనిపించలే..... రొండేళ్ళు ఎట్నో జరిగిపోయినయ్.... ఆడీడ కూలీ చేసుకుంటూ.... ఈ ఊరొచ్చా.... ఈ బంగ్లాల ఉండేళ్ళే మా బంధువులు.... ఆళ్ళు తప్ప ఎవరు లేరు.... చిన్న పిల్లలా చెప్పుకొచ్చింది.

"బ్యాంకుల పదివేలున్నయ్.... నారెక్కల కష్టం కావాల్న"

నవ్వాను.

"ఏదురు డబ్బులు.... మా దొరసాని అట్లిచ్చే మా వోణ్ణి లేపుకుపోయింది." మళ్ళీ నవ్వింది..... ఈ నవ్వుల్ని వదిలి ఎలా వెళ్ళాడో అర్థం కాలేదు.

"మళ్ళీ పెళ్ళి చేసుకోవా"

"నువ్వొప్పుకుంటె.... చేసుకుంట.... మొగుడొదిలేసిన దాన్ని..... మోటు దాన్ని... నన్నెట్ట చేసుకుంటావ్" ఇల్లు దద్దరిల్లేలా నవ్వింది.

"నాకేం తక్కువ... హాయిగా చేసుకోవచ్చు."

"నా సామి రంగ... నువ్వుగానీ నన్ను చేసుకోవాలి.... నీ పళ్ళు కూడా నేనే తోముతా.... వెయ్యిండ్లల్ల పని చేసయినా సరే.... నిన్ను పోషించుకుంట.... నువ్వట్టా సిగరెట్లు తాగుతా కుర్చో..... చాలు..... అయినా ఆశకైనా హద్దుండాల్లే.. ఆ మాటన్నవు చాలు."

"ఉదయం... చూసానంటున్నావ్.... ఒక్క రోజులో... ఇంత ప్రేమ ఎలా సాధ్యం."


"సంవత్సరాలు కావాల్నా... కనపడ్డవ్.... చెయ్యేస్తే వాడే నా ఒంటి మీద చెయ్యెయ్యాల అనుకున్న.... నీ గురించి కనుక్కున్న.... దేవుని లాంటోని వంట..... అందుకే చూడంగానే పడిపొయ్యింట... దేవుడివి గదా.... చెడ్డోనివయినా ఒదిలేదాన్ని కాననుకో."

ఏం మాట్లాడాల్లో అర్థం కాలేదు.....

"పొయి వస్తా మగాడా" మళ్ళీ మా వోళ్ళకు తెలిసిందంటే.... ఇబ్బంది."

"ఏం కాదులే..... తెల్లవార్లు ఉండు."

ఒక్క క్షణం ఆగింది.....



"షేక్‌పోరి ముట్టుకోదగ్గ దాన్నా....." బేలగా అడిగింది.

—ఎందుకో చివుక్కుమనిపించింది. చెంపలు చేతుల్లోకి తీసుకున్నాను.....

"నీ కిబ్బందయితే వెళ్ళు."

"అంత మాటనకు.... నా బంగారం" మొటికలు విరిచింది.

"కోడి కూసే వరకుంట" తలని చిన్న పిల్లలా కదిలిస్తూ అంది....

"చాలు" చేతులు కిందికి దించాను.

జీవితకాలపు అనుభవాల్ని గుప్పిళ్ళలో పోసి తెల్లవారు ఝామునెళ్ళింది.

మధ్యాహ్నమెప్పుడో లేచి, స్నానం చేసి బయటి కొచ్చాను.... సుజాత కనపడలేదు. సాయంత్రం ఫ్రెండు కోసం హాస్పిటల్ కెళ్ళాను. వాడ్ని వెతుకుతూ తిరుగుతూ ఉంటే సుజాత కనిపించింది.... చూస్తూనే షాకయ్యాను. చావు దెబ్బలు తిన్న గుర్తులతో, మొహం గుర్తు పట్టనంత మారిపోయింది. హాస్పిటల్ వెనుక ఎవరూ లేని చోటుకు తీసుకు వెళ్ళాను.

"నీ దగ్గర కొచ్చినగదా.... మా వోళ్ళకు తెల్సింది... పెళ్ళాడతానన్న మాకుర్రోళ్ళ నందరినీ కాదని.... చివరికి... కట్టు తప్పిన్నని.... ఆడమగ అందరూ కల్సి కొట్టింన్రు... నేను గూడ కొట్టిన్ననుకో..... యాభై మంది తట్టుకోలేక పోయాను. తప్పొప్పుకుని మళ్ళెన్నడు నీ దగ్గరకి రానంటె... కులంల కలుపుకుంటున్నారు.... నేను బతికున్నంతవరకు... ఆయనెప్పుడంటె అప్పుడు... పిలిస్తె చాలు.... ఎగురుకుంట పోతనని చెప్పిన.... పడేసి తొక్కింన్రు.... ఎలేసింన్రు... నిన్ను పిలిసి నిలదీస్తన్నరు..... ఆ పదివేలు తీసి ఆళ్ళ మొహాన కొట్టిన.... తాగుబోతెదవలు...... తీసుకుని గమ్మునున్నారు... ఓ అయిదేండ్ల కష్టపడితె మళ్ళీ ఆ పదివేలు సంపాయిచ్చుకోలేనా...." కిసుక్కున నవ్వింది.... పగిలిపోయిన పెదవిలోంచి రక్తం కారింది... కొంగుతో అద్దుకుంది.

"అసలెలా తెలిసింది."

"ఎంటనే ఎల్లిపోతే తెలిసేది గాదు."

"ఇలా జరుగుతుందని తెలిసే ఉన్నావా?"

"తెలిస్తె.... భయపడతానా... నువ్వు ఉండమన్నావ్ గదా... నీకంటె ఎక్కువనా" కాలి కింద భూమి కదలడం అంటే ఏమిటో తెలిసొచ్చింది నాకు....

"ఇప్పుడు... ఎలా?"

"ఏ వుంది... ఈ ఉళ్లె ఉండలేను... ఉన్నకాన్నించి ఏదో ఒక గోల చేస్తరు.... నీ కెవన్న

## ప్లే గ్రౌండు

పొట్ట, బి.పి.
లావు, షుగర్
కొలెస్ట్రాలను
కరిగించే-
పురాతన యంత్రం

**- ఈతకోట సుబ్బారావు**

ఇబ్బందయిద్ది.... ఏ ఊరన్న పోయి బతుకత.... నాలుగిండ్లళ్ళ పంజేస్తే.... బతకలేనా.... కాపోతే.... ఒకటె.... రోజుకొక్కసారన్న నీ మొకం జూసే అదృష్టం ఉండదు." కంట్లో తడిని కంట్రోల్ చేసుకోవడానికి ట్రై చేస్తూ నవ్వింది.

"ఎవర్నయినా.... పెళ్ళి చేసుకో సుజాత" బలహీనంగా అన్నాను.

"ఒంటి మీద.... చెయ్యెయ్య నంటె.... ఎవడ్నయిన చేసుకుంట"

"అదేంటి"

"మరి.... నువ్వు ముట్టుకున్న ఒళ్ళు..... ఇంకొడు చెయ్యేస్తే..... కిరసనాయిలు పోసుకుని చావను... నమ్మకం లేదా.... ఓహో... ఇంతకు ముందు కాపురం చేసిన గదా అనా.... చిన్న తనంల మా అయ్య జేసిండు. అప్పుడేం తెలవదు... ఒళ్ళూపై తెలిసింతర్వాత... నీమీద మోజు పడి.... నువ్వు చెయ్యేసినంక...నా కొడుకులు... ఎవడు చెయ్యేస్తే వాణ్ణి చంపనూ..... నిన్ను తల్చుకుంటా బతుకుతాలే....." నవ్వింది.

"మళ్ళీ ఎప్పుడు కలుస్తావ్?"

"నువ్వెప్పుడు రమ్మంటె అప్పుడు.... నేనుండే చోటు కబురు చేస్తాలే.... నీ పెండ్లికి మాత్రం తప్పకుంట పిలవాలె..... నీ పెండ్లం ఎంగిలి పళ్ళాలు నేనే కడుగుతా... పిలుస్తవా"

సిన్సియర్‌గా అడిగింది.

మొద్దు బారిన మెదడు. ఆదేశాలివ్వడం మానేసింది. అలా ఉండిపోయాను.

కొంగులోంచి సిగరెట్ పాకెట్లు బయటికి తీసింది. నా జేబుల్లో "భార్య డబ్బు సర్దినంత" జాగ్రత్తగా సర్దింది.

"నా కిష్టం గదా..... నా బంగారం... ఎక్కువ తాగకు.... వళ్ళు చెడుద్ది....." బెంగగా అంది.

అటూ. ఇటూ చూసి..... హఠాత్తుగా నా కాళ్ళు కళ్ళకద్దుకొని, చెంపలు వేసుకుంది.

"రాత్రి నా కాళ్ళు ముట్టుకున్నావ్ గదా" క్లారిఫికేషన్ ఇచ్చింది.

"పొయ్యొస్త....." నల్ల తాచులాంటి వేగం. తగ్గిపోయింది. అది దెబ్బలు తినడం వల్ల అనిపించలేదు.... తెలీని హుందాతనం.

"ఒంట్లెప్పుడన్న బాగలేకుంటె మాత్రం.... కబురు తప్పకుంట జెయ్యి....."

ఒక్క మాట కూడా ఇక మాట్లాడకుండా, ఒక్కసారి కూడా వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయింది.....

నిస్సహాయంగా తనలా వెళ్ళిపోతుంటే....

నేనాపలేదు.....

నీకు.... నేనున్నాననలేదు.... నిన్ను పెళ్ళి చేసుకుంటా ననలేదు.... కనీసం.... నిన్ను ఉంచుకుంటాననలేదు.....

సమాజాన్ని, విలువల్ని ధిక్కరించయినా సరే..... అత్యున్నత వ్యక్తిత్వంతో బ్రతకమని రాస్తూ, గౌరవం పొందుతున్న నేను గానీ, నాలోని రచయిత గానీ.... తనకు రక్షణ ఇవ్వలేదు....

ఆ "భయంకర ప్రేమ"ని అందుకోలేదు....

మాట కోసం, మానవతా విలువల కోసం నిలబడ్డ నిస్వార్థ జీవితాల్లాగే.... సుజాత కూడా.... 'పనికిరానిగతం'లో కలిసిపోయింది. ❃

